# ముద్దరాలి మ...ద్దు

అడల్ట్స్ ఓన్లీ!

బస్సెక్కి తనకి కేటాయిం... పుష్‌బాక్ సీట్లో రిలాక్సింగ్‌గా కూచున్నాడ చైతన్య.

మూడు సంవత్సరాల గాప్ తరు... త మామయ్య వాళ్లింటికి వెళ్తున్నాడు. అది కూడా కంప్యూటర్ ఇ... జనీర్‌గా ఉద్యోగం సాధించిన తర్వాత సగర్వంగా. దేన్నయితే తన ... సాధించేవరకు తమ ఇంట్లో అడుగుపెట్టవద్దని ఉష తనకు కండిష... పెట్టిందో అది సాధించి మరీ వెళ్తున్నాడు.

అతని మనసునిండా మరదలును గ... ంచిన మధురోహాలు గిలిగింతలు పెడుతున్నాయి. అతని కళ్లముందు ఉష ... ్యమంగళ రూపం చిలిపిగా కదలాడుతోంది.

ఉష! నిజంగా ఉష అప్పుడే ఉదయిస్తున్న స... కిరణాల కాంతివంటి ముఖవర్చస్సున్న ముగ్ధ. సన్నగా, పొడవుగా, ఎర్రగా, చూడగానే ... స్కాంతంలా ఆకర్షించే రూపంతో వయసుకి మించిన తెలివితేటలతో దరహాస చంద్రికలన... దజల్లుతూ నవ్వుతూ తుళ్ళుతూ గలగల పారే సెలయేరును గుర్తుకు తెస్తుంది. మామిడి ష... ను కడుపారా భుజించి మత్తెక్కి కొమ్మల లేత రెమ్మల మధ్య కూచుని కుహూకుహూ అని ... వాలు చేసే కోయిల గుర్తొస్తుంది. పరిమళాలు గుబాళింపచేసే విరజాజి మొక్క, అప్పుడే ... విచ్చుకుంటున్న కలువకన్నె స్ఫురణకు వస్తాయి. రాశిపోసిన సౌందర్యానికి మారుపేరులా వుంటుంది ఉష. ఆమెని తలచుకున్నంతనే మనసులో ఏదో తెలీని పరవశం. తీయని మధురానుభూతి. చల్లని పిల్లతెమ్మెర సున్నితంగా హాయిగా తాకినట్టుగా ఆమెని గురించిన ఆలోచనలు అతనికి గిలిగింతలు పెడ్తున్నాయి.

మూడేళ్ల క్రితం ముచ్చట్లు మనసు పొరల్లోంచి తీయగా హాయిగా తొంగి చూసాయి.

★★★

మూడేళ్ళ క్రితం సంక్రాంతి పండుగకు మామయ్య వాళ్ళ వూరు సిరిపురం వెళ్లాడు తను.

పండుగ నాలుగురోజులు నాలుగు క్షణాల్లా గడిచిపోయాయి. తనకింకా వుండాలనే వుంది. మామయ్య, అత్త కూడా చాలా బలవంతం చేశారు ఉండమని. ఉష అమాయకమైన కళ్లనిండా తనని ఉండమని అభ్యర్థిస్తున్న గాఢమైన కోరిక! అయినా తనకి సెలవు లేకపోవడం, మర్నాటి నుంచి ప్రాక్టికల్ క్లాసులుండటం అతన్ని నిలువనీయకుండా చేశాయి.

ఆ నాలుగు రోజుల్లోనూ కేవలం నాలుగైదుసార్లు మాత్రమే ఉష తనతో మాట్లాడింది. అయినా ఆ నాలుగు మాటలు నాలుగు సంవత్సరాలకి సరిపడే కబుర్లని మాలకట్టి అతని గుండె మెడలో వేశాయి. నాలుగు వసంతాలకి సరిపడే దివ్యానుభూతిని అతని మనసు నిండా పరిమళాల గుబాళింపును నింపాయి.

తను గుమ్మంలోకి అడుగుపెట్టిన మరుక్షణం ఆమె తన సోగకళ్లతో సాదరంగా ఆహ్వానించింది. ఇల్లంతా ఎంతో ముచ్చటగా అలంకరించబడి వుంది. సంక్రాంతి పండుగ శోభ చూడాలంటే పల్లెసీమల్లోనే చూడాలి. తను నగరంలో వుంటున్నాడని గొప్పగా చెప్పుకోవడానికేగానీ అక్కడ జీవితమంతా యాంత్రికమే!

ఇంటిని తీర్చిదిద్దడంలో ఉష తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ అడుగడుగునా, అణువణువునా కనిపించింది చైతన్యకి. తాతల కాలంనాటి ఇల్లయినా ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రిపేర్లు చేయించి పెయింటింగ్ వేయించడంవల్ల సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకుని కొత్త ఇల్లులా కళకళలాడుతుంటుంది.



బొమ్మిడి అచ్చారావు

తదేక దీక్షతో తన కళ్లల్లోకి చూస్తున్న ఉషవైపు ఆరా
నపూర్వకంగా చూస్తూ "నేనంటే నీకెందుకింత ఇష్టం?" అనడిగాడు.

"ఏమిటా పిచ్చి ప్రశ్న బావా! నాకు ఊహ తెలిసినప ట్నుంచి నువ్వే నా హృదయ సామ్రాట్టువి. నీమీద మక్కు నా జన్మహక్కు. నీ పర్మిషన్ లేకుండా ఊపిరి కూడా పీల లేను" అన్నది.

ఉద్వేగంతో ఆమె ముఖాన్ని అరచేతుల్లోకి తీసుకు చటుక్కున ఆమె పెదాలమీద ముద్దు పెట్టుకున్నాడతను.

"బావా!" అంది దిగ్భ్రమతో ఉష.

చటుక్కున ఆమె ముఖాన్ని అదిమి పట్టిన చేతుల్ని వదులుచేసి వెనక్కు లాక్కున్నాడు చైతన్య.

"సారీ ఉష. తొందరపడ్డాను" అన్నాడు.

ఉష చటుక్కున అక్కడ్నుంచి లేచి వెళ్లిపోయింది.

**చైతన్య ఆమెమీద నుంచి కళ్ళు తిప్పుకోలేక పోయాడు. ఈ అందాలరాశి త్వరలోనే తన స్వంతం కాబోతున్నదన్న ఆలోచన అతన్ని గిలిగింతలు పెడుతోంది. ఒక్కసారిగా బాహువులు చాచి ఆమెను సందిట బంధించాలని, పువ్వులాంటి ఆ శరీరావయవాల్ని మృదువుగా తాకాలనీ, కౌగిలిలో కరిగించి కరిగిపోవాలని ఎన్నో కోరికలు సెగలు విరజిమ్ముతుంటే తనని తాను అదుపు చేసుకోవడం కష్టసాధ్యమనిపించింది అతనికి.**

డ్నుంచి వెళ్లిపోయింది.

మర్నాడు సంక్రాంతి పండుగ.

చాలా ఆనందంగా గడిచింది చైతన్యకు. ఓ ప్రక్క ఉష, మరోపక్క ఆమె చెల్లెలు ఛాయ అతన్ని ఛలోక్తులతో, సరదా కబుర్లతో అతనికి ఊపిరి ఆడనివ్వలేదు.

తన అనుచిత ప్రవర్తనను మరచిపోయి ఎంతో ఆత్మీయంగా, ప్రేమగా తనకి కావాల్సిన అవసరాల్ని చూస్తూ తనని నీడలా అంటిపెట్టుకుని వున్న ఉషని చూస్తుంటే చైతన్యకి ఆమెపట్ల ఆరాధన, అనురక్తి రెట్టింపయ్యాయి. ఇలాంటి అనురాగ దేవతని తను మలినం చేశాడు. అతనిలో అదోరకమైన పశ్చాత్తాపం తలెత్తి గిల్టీ కాన్షస్‌నెస్ చోటు చేసుకుంది. కానీ ఉష తన వాక్చాతుర్యంతో, అనురాగంతో అతనిలోని న్యూనత భావాన్ని చెల్లాచెదురు చేసేసింది.

రెండుమూడుసార్లు వాళ్లిద్దరూ ఏకాంతంగా మాట్లాడుకునే సందర్భాలు వచ్చాయి.

"ఏమిటి బావా! మరీ మూడీగా వున్నావు. సరదాగా కబుర్లు చెప్పు" అంటూ ఉష అతన్ని ప్రోత్సహించింది కనుమ పండుగ రోజున.

చైతన్య విస్మయంగా ఆమె వెళ్లిన వైపే చూస్తూ ఉండ యాడు. ఉష మామయ్యతోగానీ, అత్తతోగానీ జరిగిన విషయం చెప్పేస్తుందా? ఇన్నాళ్ళు త తో బుద్ధిమంతుడినని, ఆడపిల్లల వైపు కన్నెత్తి కూడా చూడని మర్యాదస్తుడినని గొప్పగా పుకుంటున్న వీళ్లందరూ తనని అసహ్యించుకుంటారా? ఈ అవమానం దు ర్కోవడానికి తను సిద్ధంగా లేడు. ఏదో సాకు చెప్పి వెంటనే తమ వూరు వెళ్లిపోతే?

ఈ ఆలోచన వచ్చిందే తడవుగా లేచి ఇంట్లోకొచ్చి సూట్‌కేస్ సర్దుకోబోయాడు చైతన్య. అయితే తన సూట్‌కేస్



ఎక్కడా కనిపించలేదు. ఏమయింది?

సరిగ్గా అప్పుడే ఉష ఆ గదిలోకి అడుగుపెట్టింది క కప్పుతో. మౌనంగా, అతనికి కనిపించే విధంగా టీపాయ్ ప కప్పు పెట్టి వెనుతిరగబోయింది.

ఆమెను పేరుపెట్టి పిలువబోయి అంతలోనే తను చేసి అనుచితమైన పని గుర్తొచ్చి "నా సూట్‌కేస్" అంటూ అర్థోక్తితోనే ఆపేసాడు.

ఉష అతనివైపు చురుగ్గా చూసింది. ఆ చూపులో చాల అర్థాలు వెతుక్కున్నాడు చైతన్య.

"నువ్వొచ్చింది పండుగ నాలుగురోజులు మాతో వాగా గపడడానికి. అంతేగానీ దొంగలా రాత్రికి రాత్రి మీ ఊరు పారిపోవడానికి కాదు. జ ఏ విషయం నేనెవరికీ చెప్పలేదు. నువ్వు నిశ్చింతగా ఉండొచ్చు" అన్నది ఉష తగ్గుస్వరంతో.

"ఉషా! థాంక్స్. నేను" అతనేదో చెప్పబోయాడుగా ఉష ఏదోపని వున్నదానిలా అక్క

## సెక్సువల్ డిస్నీలాండ్

ప్రపంచం మొత్తం మీద థాయ్‌లాండ్‌కు ఓ ప్రత్యేకత వుంది. విదేశీ టూరిస్టులు రెక్కలు కట్టుకుని మరీ థాయ్‌లాండ్ చేరుకోవాలని తపిస్తారు. అందుకుగల కారణం స్పష్టమే. సెక్స్.

థాయ్‌లాండ్‌లో వున్నన్ని నైట్ క్లబ్బులు, డిస్కో సెంటర్లు, మసాజ్ పార్లర్స్, అందమైన అమ్మాయిలు... ప్రపంచంలో ఎక్కడా కన్పించవు. ఆ కారణంగా విదేశీయులు లొట్టలేసుకుంటూ థాయ్‌లాండ్ చేరుకోవటం వల్ల ఆ దేశం టూరిజం మీద వేలాది కోట్ల డాలర్లు ఆర్జించగలుగుతుంది.

థాయ్‌లాండ్‌లో చాలా చౌకగా సెక్స్ దొరుకుతుంది. అది అందించేందుకు అందమైన అమ్మాయిలు ఇరవై నాలుగు గంటలూ రెడీగా వుంటారు. ప్రపంచం మొత్తం మీద సెక్స్, డ్రగ్స్, స్మగుల్డ్ గూడ్స్ థాయ్‌లాండ్‌లో దొరికినంత చౌకగా మరెక్కడా దొరకవు. విదేశీ టూరిస్టుల సంఖ్య తీసుకుంటే గత సంవత్సరం దాదాపు రెండు లక్షల మంది బ్రిటీష్ యువకులు థాయ్‌లాండ్‌ను సందర్శించారంటే మిగతా టూరిస్టుల సంఖ్య ఊహకు అందటం కష్టం. థాయ్‌లాండ్‌ను సందర్శిస్తున్న టూరిస్టులు ఎక్కువగా 18 నుంచి 38 ఏళ్ల వయస్సు మధ్య వున్న వాళ్లే కావటాన మరింత భారీ సంఖ్యలో టూరిస్టులను ప్రపంచవ్యాప్తంగా ఆకర్షిందుకు థాయ్‌లాండ్ ప్రభుత్వం 'సెక్సువల్ డిస్నీలాండ్'ను ఏర్పాటు చేయబోతోంది. అదే కానీ జరిగితే రసికులకు భూతల స్వర్గమంటే థాయ్‌లాండే గుర్తుకు వస్తుంది.

– ఆదెళ్ల

చైతన్య ఆమెమీద నుంచి కళ్ళు తిప్పుకోలేక పోయాడు. కాటుక కళ్ళు సోయగాలని ఒలికిస్తుంటే అతనివంకే చిరునవ్వుతో చూస్తోంది. ఈ అందాలరాశి త్వరలోనే తన స్వంతం కాబోతున్నదన్న ఆలోచన అతన్ని గిలిగింతలు పెడుతోంది. ఒక్కసారిగా బాహువులు చాచి ఆమెను సందిట బంధించాలని, పువ్వులాంటి ఆ శరీరావయవాల్ని మృదువుగా తాకాలనీ, కౌగిలిలో కరిగించి కరిగిపోవాలని ఎన్నో కోరికలు సెగలు విరజిమ్ముతుంటే తనని తాను అదుపు చేసుకోవడం కష్టసాధ్యమనిపించింది అతనికి.

"ఏయ్! ఏమిటా చూపు?" కావాలనే జారని పమిట సర్దుకుంది. చిలిపిగా అతని కళ్లల్లోకి చూసి చిన్నగా నవ్వింది.

ఆ నవ్వు అతనిపట్ల సమ్మోహనాస్త్రమయ్యింది.

"ఉషా!" అంటూ ఆమెకు దగ్గరగా జరిగాడు.

"ఊ...అక్కడే నిలబడు మహానుభావా! నీ సంగతి నాకు తెలుసుకదా. కంట్రోల్ యువర్ సెల్ఫ్" అల్లరిగా నవ్వింది ఉష.

"ఉషా! నీ ముగ్ధమోహనరూపం చూస్తూ ఇలా ఊరకే ఉండలేకపోతున్నాను" వాపోయాడు చైతన్య.

"పోనీ చూడడం మానేయ్!"

"అమ్మో! నిన్ను చూడకుండా ఉండడమే! అసంభవం!"

"అయితే బుద్ధిగా కూచో. మీదిమీదికి వస్తావెందుకు?"

"ఎందుకో నీకు తెలీదా?"

"తెలుసు కాబట్టే మీదకి రావద్దంటున్నది?"

"చాలా! అన్యాయం సుమా!"

"నా పేరు సుమ కాదు ఉష."

"ఓహ్ గుడ్ జోక్! కానీ నా సంగతి..."

"చదువు పూర్తయ్యేవరకు నీ మనసులో ఎలాంటి ఆలోచనలు పెట్టుకోవద్దు. మా బావ

యూనివర్సిటీ ఫస్టున రావాలి. గోల్డ్‌మెడల్‌నందు  ాలి.''

''ఓ తప్పకుండా సాధిస్తాను.''

''ఇలా డైవర్ట్ అయితే సాధించడం కష్టం.''

''ఇంతకీ నాక్కాబోయే భార్యను కళ్లారా చు  కోవడం తప్పా?''

''తప్పే మహాశయా! దేనికైనా సమయం  ందర్భం ఉంటాయి. ఆ సందర్భమింకా రాలేదు.''

''ఓసారి నీ ముంజేతినిలా ఇవ్వు.''

''ఎందుకు?'' రెప్పలల్లార్చుతూ అడిగింది  ష.

''ముద్దు పెట్టుకోవాలి.''

''ఎంత ధైర్యం నీకు? ఎక్కడో చోట ముద్దు  ట్టుకోకపోతే ఉండలేవన్నమాట.''

''పోనీ నేను చేయబోయే పని నువ్వు చేయ  డదూ?''

''ఆ...ఏంటీ?''

''అదే నువ్వు ముద్దు పెట్టుకోకూడదూ నను

''ఛీ పాడు.''

''ఏం కాదు. బుగ్గివ్వనా, చెయ్యివ్వనా?''

''ఏదీ ఇవ్వొద్దు మహాశయా! నీ చెవి ఇవ్వు.'

''ఎందుకు!''

''మెలిపెట్టడానికి. మరీ బరితెగించిపోతున్నా  .''

''నీ మూలాన్నే!''

''నేనేం చేశాను?''

''ఇంతందంగా ఎందుకున్నావు మరి?''

''బాగుంది. అందంగా వుండడం నా తప్పా

''ముద్దు పెట్టుకోవడం నా తప్పా?''

''ఇదిగో ఆఖరిసారిగా చెప్తున్నాను. ఈసారి  దగ్గర ముద్దు సంగతి ఎత్తావంటే ఊరుకోనంతే! బాగా చదివి గోల్డ్ మెడల్ సంపాదించాక  న్ను చూడటానికి రా. అప్పుడిస్తాను నువ్వడిగింది.''

''ఏమడిగినా ఇస్తావా?''

''ఏమడుగుతావు? ముద్దేకదా!''

''ఏదడిగినా ఇస్తానన్నావు. నా ఇష్టమొచ్చింది  డుగుతాను.''

''నాకిష్టమైతే ఇస్తాను.''

''సరే. ఈసారికి ఊరుకుంటున్నాను. బిటెక్  రీక్షలు రాసి గోల్డ్‌మెడల్ సంపాదించాకనే వస్తాను. జస్ట్ త్రీ ఇయర్స్. త్రీ మంథ్స్‌లా గడిచి  ాయి'' చైతన్య గొంతులో దృఢ నిశ్చయం ధ్వనించింది.

ఉష ముఖంలో విజయం సాధించిన చిరున .

''గుడ్! ఆ మాట మీదే వుండు. ఇంకో నా  గు రోజులుండవా?'' వేడికోలుగా అంది ఉష.

''ఊహూ! రేపే ప్రయాణం!'' చెప్పాడు చై .

★★★

బస్ ఓ కుదుపుతో ఆగింది.


ఆలోచనల నుంచి ఉలిక్కిపడి బయటపడ్డాడు చైతన్య.

''సిరిపురం దిగండి'' అంటున్నాడు కండక్టర్.

హడావుడిగా ఎర్‌బ్యాగ్ భుజానికి తగిలించుకుని బస్ దిగేశాడు చైతన్య. ఎద్దులబండి సిద్ధంగా వుంది బస్టాండులో.

బండి దిగుతుండగానే ఉష గుమ్మంలోనే ఎదురయింది.

మూడేళ్ల సుదీర్ఘ కాలం ఉషలో పెద్ద మార్పు తేలేదుగానీ మునుపటికన్నా అందంగా వుంది. కాస్త ఒళ్లు చేసింది. అతన్ని కళ్లతోనే ఆహ్వానించింది.




రాత్రి భోజనాలయ్యాక సన్నజాజి పందిరి కింద వేసిన మంచంమీద నడుం వాల్చాడు చైతన్య.

''నిద్రపోతున్నావా బావా?'' అంటూ అతని మంచంమీద చివరగా కూర్చుంది ఉష.

''అరె...ఏమిటిది?'' చటుక్కున లేచి కూచున్నాడు చైతన్య.

''అదేంటలా భయపడిపోతున్నావు?''

''ఆరుబయట, పైగా అత్తా మామయ్యా అటు ఇటు తిరుగుతున్న సమయంలో మనం ఇలా ఒకే మంచం మీద...ఊహూ...బావుండదు''

''ఎందుకు బావుండదు. కాబోయే భార్యాభర్తలం. మనం ఎవరి గురించయినా ఎందుకు భయపడాలి?''

''కాబోయే భార్యభర్తలమేగానీ ఇంకా కాలేదుగా. మన హద్దుల్లో మనముండాలి.''

''కానీ బావా నిన్ను చూస్తూ ఇలా చేతులు ముడుచుకుని కూచోలేకపోతున్నాను. ఏదీ నీ బుగ్గిలా ఇవ్వు.''

''ఎందుకు?'' విస్తుపోయి చూసాడు చైతన్య.

''ఎందుకేంటి ముద్దు పెట్టుకోవడానికి'' అతని ముఖాన్ని రెండు చేతులతోను పట్టుకుని అతని ముఖం మీదకి వంగింది ఉష.

''వద్దు...వద్దు'' విడిపించుకోబోయాడు చైతన్య.

కిలకిలా నవ్వింది ఉష.

''ఏమిటి బావా ఆడపిల్లలా మరీ కంగారు పడిపోతున్నావు? ఎందుకంత భయం?'' అన్నది.

''నువ్వు మగాడిలా అడ్వాన్స్ అయిపోతున్నందుకు. నువ్వు నా ఉషవేనా అని అనుమానం కలుగుతోంది.''

''ఏం బావా! ముద్దడిగితే తప్పా?''

''తప్పే! నువ్వు బిఎస్సీ యూనివర్సిటీ ఫస్టన రావాలి. గోల్డ్‌మెడల్ సంపాదించాలి. అప్పుడు ముద్దయినా, ముచ్చటయినా మరొకటైనా!''

అతను తనను ఆట పట్టిస్తున్నాడని ఉషకర్థమైపోయింది. గతంలో అతను ముద్దు పెట్టుకోబోతే సరిగ్గా ఇదే మాట అన్నది. ఇప్పుడు అతనదే రిపీట్ చేస్తున్నాడు.

''బావా...నువ్వూ'' అని చెవి మెలిపెట్టేసింది.

నవ్వేశాడు చైతన్య.

''అన్నీ సాధించావని, నా అంతట నేను వచ్చి ముద్దివ్వబోతే ఇంత బెట్టా? మగాడిననిపించుకున్నావు'' బుంగమూతి పెట్టి అంది ఉష.

చైతన్య ఆమె కళ్లల్లోకి ప్రేమగా, ఆర్తిగా, ఆప్యాయంగా, ఆరాధనగా చూసాడు. అతని మాటలు ఆమె చెవిలో వెన్నెల సోనలుగా ధ్వనించాయి.

''ఆ రోజు నువ్వు నా కర్తవ్యాన్ని గుర్తు చేసావు. పట్టుదలతో నీ ఛాలెంజ్‌నే మననం చేసుకుంటూ దీక్షగా చదివి అనుకున్నది, నువ్వడిగింది సాధించాను. అప్పుడు మనసు పరిపక్వం కాని వయసులో నిన్ను ముద్దడిగాను. మూడేళ్ళ తర్వాత ఈ రోజు ఆలోచిస్తుంటే అప్పుడు ఎంత పొరపాటుగా ప్రవర్తించానో అర్థమవుతోంది. మామయ్యకు చెప్పాను. నీ పరీక్షలు కాగానే వేసవిలోనే మన పెళ్లి. ముద్దు ముచ్చట్లన్నీ మన పెళ్లయ్యాకనే. బాగా చదువుకో. నేను రేపు ఉదయమే వెళ్లిపోతున్నాను.''

అతని చివరి మాట విని విస్తుపోయి చూసింది ఉష.

చైతన్య చల్లగా చూసి మెల్లగా అన్నాడు

''నా ఉష చాలా మంచి పిల్ల. జస్ట్ త్రీ మంథ్స్ త్రీ డేస్‌లా గడిచిపోతాయి. ఆరోజు కోసం ఇద్దరం ఎదురు చూద్దాం.''

''ఎంతగా ఎదిగిపోయావు బావా! హేట్సాఫ్ బావా! నీ నిగ్రహానికి, స్థిర నిర్ణయానికి జోహార్లర్పిస్తున్నాను'' గర్వంగా, అంతకు మించిన తృప్తితో అన్నది ఉష.

చైతన్య నవ్వుతూ చూసాడు మరదలి వంక.

★